క్లుప్తంగా

క్రీడలతో ఆరోగ్యం



క్రికెట్ పోటీలను
ప్రారంభిస్తున్న సర్పంచ్ లింగం

షాబాద్: క్రీడలు దేహదారుఢ్యానికి దోహదపడతాయని రంగారెడ్డి జిల్లా దామర్లపల్లి సర్పంచ్ బోకుల లింగం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దామర్లపల్లిలో గ్రామంలో క్రికెట్ క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమ తిగా రూ. 20వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10వేలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఓటమి గెలుపునకు నాంది కావాలని, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా ఆటలు ఆడాలని సూచించారు. క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడుతాయన్నారు. ఆర్గనైజర్లు బండ కుమార్, కర్రి రమేష్, కమ్మరి మాధవచారీ, బోకుల మహేందర్ ఉన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



గెలుపొందిన విద్యార్థులు

కేశంపేట: జార్ఖండ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి 32వ సబ్ జూనియర్ త్రోబాల్ టోర్నమెంట్‌లో రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాంస్య పతకం సాధించారు. 8వ తరగతి చదువుతున్న అఖిల, వైష్ణవి పోటీల్లో పాల్గొని గెలుపొందినట్లు ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తెలిపారు. కాంస్య పతకం సాధించడంపై విద్యార్థులతో పాటు పీఈటీ శిరీషలను మండల విద్యాధికారి మనోహర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రీనివాససాగర్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ యాదయ్య అభినందించారు.

ఇత్తడి ద్వారం బహూకరణ



పూజలు చేస్తున్న అర్చకులు

షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా జానంపేట వేంకటేశ్వరస్వామి దేవాలయానికి ఓ భక్తుడు సోమవారం ఇత్తడితో తయారు చేయించిన ఉత్తర ద్వారాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, వ్యాపారవేత్త బాల్‌రాజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ కలల సమాజాన్ని నిర్మించుకుందాం

సర్పంచ్ బండారి శైలజ



నాటక ప్రదర్శన ప్రారంభించి
మాట్లాడుతున్న శైలజ తదితరులు

చేవెళ్ల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో ఆదివారం రాత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ సౌజన్యంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో 'సంఘం శరణం గచ్ఛామి' అనే అంబేడ్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాలపై చూపుతున్న వివక్షను రూపుమాపాలనే ఉద్దేశంతో అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందజేశారన్నారు. ఆయన జీవిత ఆశయాలు, లక్ష్యాలను నేటి తరానికి తెలియజేయడం కోసం నాటకం ప్రదర్శించటం చాలా సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే అంబేడ్కర్ ఆశయాలు నెరవేర్చినట్లు అవుతుందన్నారు. అంబేడ్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సామిల్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సీఐటీయూ డివిజన్ ఇన్‌చార్జి దేవేందర్, ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ ఇన్‌చార్జి అరుణ్‌కుమార్, సోషల్‌వెల్ఫేర్ అధికారులు మాధవి, సురేశ్, జయప్రద, పాండు, ఉపాధ్యాయుడు సుధాకర్, నాయకులు యాదయ్య, విజయ్, సత్యనారాయణ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట: ఠాణాలో కేక్‌కట్ చేస్తున్న ఎస్‌ఐ శంకర్, బృందం



పరిగి: వేంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు



కుల్కచర్ల: బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర ఆలయంలో..



వికారాబాద్: అనంతపద్మనాభ స్వామి ఆలయానికి బారులు తీరిన భక్తులు

నూతనోత్సాహం

నూతన సంవత్సరం సందర్భంగా సకల జనుల సంబురాలు అంబరాన్నంటాయి. గడిచిన కాలానికి గుడ్‌బై చెబుతూ.. కొత్త ఏడాదికి గ్రాండ్ వెల్‌కం చెప్పారు. ఆదివారం అర్ధరాత్రి (సోమవారం తెల్లవారు జామున) తరువాత కేక్‌లు కట్‌చేశారు. బాణాసంచాలు కాలుస్తూ కేరింతలు కొట్టారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడగా.. రీసార్టులు, వ్యవసాయ క్షేత్రాల్లో యువత తెల్లవార్లూ ఎంజాయ్ చేశారు.

-సాక్షి, నెట్‌వర్క్



తాండూరు టౌన్: శ్రీరాజరాజేశ్వర స్వామి
అలంకరణలో పరమశివుడు



కొడంగల్ రూరల్: వేంకటేశ్వరుడి సన్నిధిలో..



వికారాబాద్‌లో.. కేక్‌కట్ చేస్తున్న దృశ్యం



వికారాబాద్: ప్రత్యేక దర్శనంలో..

నేడు రైతు అవగాహన సదస్సు

కొడంగల్ రూరల్: వరి సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు సాధ్యసాధ్యాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు ఓం ట్రేడింగ్ కంపెనీ నిర్వాహకులు తెలిపారు. స్థానిక కెఎస్‌వీ ఫంక్షన్‌హాలులో మంగళవారం ఉదయం 10గంటలను సదస్సు ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో ఎకరానికి వంద బస్తాల ధాన్యం దిగుబడికి నిపుణుల ద్వారా మేలైన పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సంపూర్ణ పోషకాలు, సస్యరక్షణ చర్యలపై సూచనలు ఇవ్వనున్నామని, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని సూచించారు.

అన్నివర్గాలకు అండగా ఉంటాం

మంచాల: కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జంగయ్యగౌడ్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కొర్రవాణీతండాలో విశ్వవాణి ప్రార్థన మందిరంలో ప్రభుత్వం తరఫున క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా జంగయ్య మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా ఉంటుందన్నారు.

12 డ్రంకెన్ డ్రైవ్ కేసులు

ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు ఆదివారం రాత్రి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందిపై కేసులు నమోదు చేశారు. వాహనాలను స్వాధీనం చేసుకునట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ వెంకటయ్య తెలిపారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు



పరిగి: అక్షింతలను పంపిణీ చేస్తున్న
కమిటీ సభ్యులు



పూడూరు: ఆలయం నుంచి అక్షింతలను
తీసుకెళ్తున్న నాయకులు

పరిగి: అయోధ్య రామ మందిర అంక్షింతలను ఆర్‌ఎస్‌ఎస్ హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు ఇంటింటికీ పంపిణీ చేశారు. సోమవారం పరిగి పట్టణం 3వ వార్డులో ఆంజనేయులు ఆధ్వర్యంలో అక్షింతలను అందజేశారు.

15 వరకు పూజలు

పూడూరు: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేయాలని సర్పంచ్ బుచ్చన్న యాదవ్ అన్నారు. మండల పరిధి దేవనోనిగుడ ఆలయంలో కలశంతో ఇంటింటికీ వెళ్లి, అక్షింతలతో పాటు రామమందిర చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం కలశాన్ని ఆలయంలో ఉంచారు. ఈ నెల 15 వరకు పూజలు నిర్వహించి, అయోధ్యకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, భాస్కర్, భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ నాయకుడు రంగరాజు. చిత్రంలో సభాపతి ప్రసాద్‌కుమార్

– అనంతగిరి



సభాపతి జి. ప్రసాద్‌కుమార్‌ను ఆదివారం ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి

– ధారూరు

ప్రకృతి యాత్ర.. పవిత్ర జాతర

- నేడు తేరు ఊరేగింపు
- రేపు ఆంజనేయస్వామి జాతర షురూ

బొంరాస్‌పేట: కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తుల విశ్వాసం చూరగొన్న మామిడికుంట ఆంజనేయస్వామి జాతర బుధవారం ప్రారంభం కానుంది. దుద్యాల మండలం చిల్మల్‌మైలారం శివారు అటవీ ప్రాంతంలో వెలసిన స్వామివారికి, పవిత్ర జాతర, ప్రకృతి యాత్ర పేరుతో ఉత్సవాలను నిర్వహించనున్నారు. నాలుగురోజుల పాటు జరిగే వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. పరిసర ప్రాంతాలను భక్తులకు అనుగుణంగా తీర్చిదిద్దారు. సౌకర్యాలు ఏర్పాటు చేశారు. యేటా మార్గశిర మాసంలో పౌర్ణమి తర్వాత ఐదో రోజు నుంచి నాలుగు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి వేళలో కొడంగల్ ఆలయ ధర్మకర్తలైన దేశ్‌పాండే వంశస్తుల కుటుంబం నుంచి స్వామివారి వేంచేపు కార్యక్రమం, బుధవారం జాతర, గురువారం హోమం, శుక్రవారం సాయంత్రం పెరుగుబసంతం, ఉట్టి, శనివారం స్వామివారిని తిరిగి కొడంగల్‌కు తరలించనున్నారు.

మూలాలు

మూడు శతాబ్దాల క్రితం వెలసిన మామిడికుంట ఆంజనేయస్వామికి.. 150 సంవత్సరాలుగా యేటేటా ఉత్సవాలు జరుగుతున్నాయి. దేశ్‌పాండే వంశస్తుడైన హనుమంతరావు కుమారులు, మనవళ్లు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మార్గశిర బహుళ సప్తమి నుంచి దశమి వరకు జాతర జరుగుతుంటుంది.



మామిడికుంట వేడుకలకు మెరుగులు

జానపదుల జాతర



పల్లె ప్రజలకు దైవభక్తి ఎక్కువ. వారికి ఇష్టమైన దేవుళ్లకు అనువైన ప్రకృతి ఒడిలో పవిత్ర స్థలాలను సమకూర్చి దేవతలను ప్రతిష్ఠించారు. ఆలయ ధర్మకర్తలుగా దేశ్‌పాండే వంశస్తులైన మాతాతలు ఉన్నారు. యేటా మా కుటుంబం నుంచి ఉత్సవాలను ఆరంభిస్తాం. బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు.

– ముద్దప్ప దేశ్‌ముఖ్, ఆలయ ధర్మకర్త, కొడంగల్



ఆలయంలో ఆంజనేయస్వామి

దేశానికే ఆదర్శం అయోధ్య ఆలయం

బీజేపీ నాయకుడు అంజిరెడ్డి



అక్షింతలను రవీందర్‌చారి కుటుంబ సభ్యులకు
అందజేస్తున్న నాయకులు

మొయినాబాద్‌రూరల్: అయోధ్య రామజన్మభూమి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల అంజిరెడ్డి, అయోధ్య రామజన్మభూమి సంరక్షక సభ్యులు రవీందర్‌చారి పేర్కొన్నారు. మండలంలోని అమ్డాపూర్ గ్రామంలో అయోధ్య రామజన్మ భూమి అక్షింతలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. అయోధ్య రామజన్మభూమిని సందర్శించి వడ్ల రవీందర్ కుటుంబ సభ్యులకు రాములోరి అక్షింతలను, రసీదును అందజేశారు. జై రామజన్మభూమి, జై అయోధ్య అంటూ నాయకులు, యువకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో నోముల అంజిరెడ్డితో పాటు మన్నె ప్రభాకర్‌రెడ్డి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం

కాంగ్రెస్ నాయకులు భీంభరత్, సురేందర్‌రెడ్డి

షాబాద్: అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని భారత్ పెట్రోల్ బంక్‌లో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు బ్రిటీష్ కబంధహస్తాల నుంచి భారతజాతికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్‌రామ్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, నాయకులు పామెన నర్సింహులు, అశ్వక్‌అలీ, శ్రీను, చెన్నయ్య, నర్సింహులు తదితరులు ఉన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

మండల అధ్యక్షుడు ఎన్. లింగం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

షాబాద్: ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలని షాబాద్ మండల అధ్యక్షుడు ఎన్. లింగం ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ ఆవరణలో ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అందరికీ నూతన సంవత్సరాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లంతా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ –ఏ గ్రూపులోకి మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాసయ్య, జంగయ్య, వెంకటయ్య, జనార్దన్, కావలి చంద్రశేఖర్, బాల్‌రాజ్, వెంకటయ్య, నర్సింహులు, గౌరీశ్వర్ తదితరులు ఉన్నారు

పెండింగ్ బకాయిలు చెల్లించండి

సర్పంచ్‌ల సంఘం షాబాద్ మండల అధ్యక్షుడు చందిప్ప జంగయ్య



మాట్లాడుతున్న జంగయ్య, ప్రభాకర్‌రెడ్డి


షాబాద్: గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు చందిప్ప జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పీఆర్‌ఆర్‌ఎం మినీ స్టేడియంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు ఏళ్లతరబడి నిధులు రాక అభివృద్ధిలో వెనుకపడి పోయామన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. సర్పంచుల పదవీ కాలం పూర్తియిన తర్వాత ప్రత్యేక అధికారులను నియమించకుండా పూర్తి బాధ్యతలు సర్పంచ్‌లకే ఇవ్వాలన్నారు. నిధుల విడుదల జాప్యంతో సర్పంచ్‌లు ప్రజలకు సమాధానం చెప్పలేక, పనులు పూర్తి చేయలేక సతమతమవుతున్నారని వాపోయారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణకు నిధులు లేక, చిన్న పంచాయతీల సర్పంచ్‌లు ట్రాక్టర్ కిస్తీ చెల్లించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం చెత్త తరలింపు, అవెన్యూ ప్లాంటేషన్‌కు నీటి సరఫరా, ఇతరత్రా పనులకు ట్రాక్టర్ నిర్వహణ, డీజిల్‌కు సైతం డబ్బులు లేవన్నారు. తాగునీటి పైపులైన్ల లీకేజీలు, వీధి లైట్ల కొనుగోలు, మోటార్ల మరమ్మతులను సైతం సర్పంచ్‌లే సొంతంగా చేయిస్తుండగా, ప్రతి నెలా సిబ్బంది వేతనాల కోసం నానా తంటాలు పడుతున్నామని వాపోయారు. సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, కుమ్మరి దర్శన్, లింగం, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్, నాయకులు రవీందర్, పాండు, రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్ ఉన్నారు.

ఆ బదిలీలను రద్దు చేయాలి

పరిగి: 317జీఓ ద్వారా జరిగిన బదిలీలను రద్దు చేయాలని సేవ్ రంగారెడ్డి కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, తాండురు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 317తో పరిమితికి మించి జిల్లాలోకి బదిలీలు చేయడం వలన ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండాపోయాయని ఆందోళన వ్యక్తంచేశారు. అంతే కాకుండా సీనియర్లకు పదోన్నతుల్లో జాప్యం జరగనుందని పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వలన అనేకులు ఇబ్బందులకు గురౌతున్నారని, విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. సమస్యను సీఎం దృష్టికి తెసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలు టీఆర్‌ఆర్, బీఎమ్మార్లకు
వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు



కృష్ణగిరిలో స్వామివారు

వైభవంగా కృష్ణగిరి జాతర

శ్రీ కృష్ణస్వామి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. దుద్యాల మండల కేంద్రం దుద్యాల శివారు కృష్ణగిరిలో వెలసిన కృష్ణ భగవానుడికి మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో అశేష భక్తజనం పాల్గొని పూజలు చేశారు. చివరి రోజైన సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు లంకాదహనం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

–బొంరాస్‌పేట



క్రయవిక్రయాలతో కిటకిటలాడుతున్న
ఆలయ పరిసరాల్లో వెలసిన దుకాణాలు